Eenadu 01-03/06/15



# మెట్రో వెలుగు జిలుగులు

## వెయ్యి స్తంభాలపై కటౌట్లు..రంగుల లైట్లు

**ఈనాడు, హైదరాబాద్:** నగరమంతా మెట్రో స్తంభాలు వెలుగు జిలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రధాన రహదారి మధ్యలో ఉన్న స్తంభాలు విద్యుత్తు దీపాలతో భాగ్యనగరానికి సరికొత్త శోభను తెచ్చాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో వెయ్యి స్తంభాలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాలు, మహనీయుల చిత్రాలతో హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ కటౌట్లు ఏర్పాటు చేసింది. పగటిపూట ఈ కటౌట్లు, ఆకర్షిస్తుండగా.. రాత్రివేళ స్తంభాలపై భిన్న రంగుల్లో వెలుగులు ఆ మార్గంలో వెళ్లేవారికి కొత్తనగరాన్ని చూస్తున్న అనుభూతిని కల్గిస్తున్నాయి.